ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
26-07-2024
శుక్రవారం
మల్కాజిగిరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
సంపుటి : 01 | సంచిక : 328 | పేజీలు : 8 | వెల : 4
జయభేరి

# 2,91,159 కోట్లతో భట్టి పద్దు

తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో గురువారం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రూ.2,91,159 కోట్లతో పూర్తి పద్దును శాసనసభలో ప్రవేశపెట్టారు. మూలధన వ్యయం రూ.33,487 కోట్లుగా పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపై ఎక్కువ ఫోకస్ చేసిన ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా వ్యవసాయం రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఆర్థిక లోటు అంచనా రూ.49,255.41 కోట్లు కాగా.. ప్రాథమిక లోటు అంచనా రూ.31,525.63 కోట్లుగా ఉంది. రెవెన్యూ మిగులు అంచనా రూ.297.42 కోట్లు. అలాగే పన్ను ఆదాయం రూ.1,38,181.26 కోట్లు, పన్నేతర ఆదాయం రూ.35,208.44 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా రూ.26,216.28 కోట్లు, కేంద్రం గ్రాంట్లు 21,636.15 కోట్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాది రూ.57,112 కోట్ల అప్పులు తీసుకోవాలని ప్రతిపాదించారు. నిజాం షుగర్స్ తిరిగి ప్రారంభిస్తామని భట్టి తన బడ్జెట్ ప్రసంగంలో వివరించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆగస్ట్ 2 వరకూ కొనసాగనుండగా.. శుక్రవారం అసెంబ్లీకి సెలవు. ఈ నెల 27న బడ్జెట్‌పై చర్చ సాగనుంది.



...మిగతాది 2 లో



## ఇది రైతు శత్రువు ప్రభుత్వం అని తేలిపోయింది

» బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజం

**జయభేరి, హైదరాబాద్, జూలై 25:**

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బడ్జెట్‌ను చూస్తుంటే ఇది రైతు శత్రువు ప్రభుత్వం అని తేలిపోయిందన్నారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కేసీఆర్ పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ముగిసిన అనంతరం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద కేసీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని ఆర్థికాభివృద్ధిని కాంక్షించి అనేక పథకాలను ప్రవేశపెట్టింది. యాదవ సోదరుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గొర్రెల

...మిగతాది 2 లో



## పంతులమ్మ అవతారమెత్తిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**జయభేరి, న్యూ డిల్లీ జూలై 25:**

నిత్యం అధికారిక కార్యక్రమాలతో బిజీ బిజీగా ఉండే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పంతులమ్మ అవతారమెత్తారు ఢిల్లీలోని ఓ పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఢిల్లీలోని ప్రెసిడెంట్స్ ఎస్టేట్‌లో ఉన్న డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కేంద్రీయ విద్యాలయాన్ని గురువారం ఉదయం రాష్ట్రపతి సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ - బీలోని విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఓ తరగతి గదిలోకి వెళ్లిన ముర్ము.. విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా వారికి పలు ప్రశ్నలు సంధించారు. అదేవిధంగా పాఠశాలలో అందుతున్న విద్య, ఇతర సౌకర్యాల గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.



## దేశాన్ని ఏకతాటిపై నిలపడానికి కొత్త తరానికి అవకాశం

» అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**జయభేరి, వాషింగ్టన్ జూలై 25:**

దేశాన్ని ఏకతాటిపై నిలపడానికి కొత్త తరానికి అవకాశం కల్పించడానికే తాను అధ్యక్ష రేసు నుంచి తప్పుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. తర్వాత తరానికి బాధ్యతలను అప్పగించడమే మేలైన మార్గమని భావించినట్లు వెల్లడించారు. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ప్రకటించిన తర్వాత

...మిగతాది 2 లో



## మహిళల్ని వేధిస్తే తాటతీస్తాం...

**జయభేరి, విజయవాడ, జూలై 25:**

ఆంధ్రప్రదేశ్ లో సోషల్ మీడియాలో మహిళల్ని వేధించే వారి సంగతి చూడటానికి ప్రత్యేకమైన విభాగం ఏర్పాటు చేయాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రకటించారు. మహిళలపై అనుచితమైన పోస్టులు పెట్టాలంటే ఎవరైనా సరే భయపడేలా చేస్తామని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల కాలంలో సోషల్

...మిగతాది 2 లో

## ఏసీబీ వలలో సబ్ రిజిస్టర్



**జయభేరి, హన్మకొండ జిల్లా:**

పరకాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు జరిపారు. సబ్ రిజిస్టర్ సునీత, ప్రవేట్ డాక్యుమెంటల్ ఆపరేటర్ బి. నరేష్ గిఫ్ట్ డాక్యుమెంట్ మాదారం శివారులోని 481c సర్వే నెంబర్ భూమి రిజిస్ట్రేషన్ కోసం శ్రీనివాస్ అనే వ్యక్తి సంప్రదించగా డబ్బులు డిమాండ్ చేసారు. దాంతో శ్రీనివాస్ ఏసీబీ అధికారులనుఆశ్రయించడంతో 80,000 నగదు ఇస్తుండగా సబ్ రిజిస్టర్ తో పాటు, ప్రవేటు ఆపరేటర్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

## తెలంగాణకు భారీగా పెరిగిన అప్పులు

**జయభేరి, హైదరాబాద్, జూలై 25:**

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఇవాళ అసెంబ్లీ ప్రవేశ పెట్టింది. ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2024 సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఫిబ్రవరిలోనే బడ్జెట్ ప్రవేశ పెట్టాల్సి ఉన్నప్పటికీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తీసుకొచ్చారు. పూర్తిస్థాయిలో ఆర్థిక వనరులపై పట్టు లేదని, కేంద్రం నుంచి రావాల్సిన నిధుల వివరాలు తెలియాల్సి ఉన్నందున అప్పట్లో ఆ నిర్ణయం తీసుకున్నారు. ఈ మధ్యనే కేంద్రం కూడా పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులను బేస్ చేసుకొని ఇప్పుడు బడ్జెట్‌ను రూపకల్పన చేశారు. మొత్తం రూ.2,91,159 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. 'ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే

...మిగతాది 2 లో




## కేజ్రీవాల్, సిసోడియా, కవితల జ్యుడీషియల్ కస్టడీని పొడిగించిన ఢిల్లీ కోర్టు



**జయభేరి, న్యూఢిల్లీ జూలై 25:**

ఎక్సైజ్ స్కామ్ తాలూకు మనీ లాండరింగ్, అవినీతి కేసులో ఢిల్లీ కోర్టు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని గురువారం పొడిగించింది. ఈడి దర్యాప్తు చేస్తున్న మనీలాండరింగ్ కేసులో జులై 31 వరకు, సిబిఐ దాఖలు చేసిన అవినీతి కేసులో ఆగస్టు 8 వరకు కేజ్రీవాల్ కస్టడీని ప్రత్యేక జడ్జీ కావేరి బవేజా పొడగించారు. మనీ లాండరింగ్ కేసులో నిందితుల జ్యుడీషియల్ కస్టడీని కూడా జడ్జీ జులై 31 వరకు పొడగించారు. నిందితులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు ప్రవేశపెట్టారు. సుప్రీం కోర్టు ఇదివరలో ఈడి కేసులో కేజ్రీవాల్ కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. అయినా ఆయన ఇప్పటికీ తీహార్ జైలులో ఉన్నారు. కారణం ఆయన కేసులో బెయిల్ బాండ్ సమర్పించలేదు. ఆయన సిబిఐ కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## భారీగా పెరిగిన అప్పులు

కలలు సాకారమవుతాయని సుదీర్ఘ కాలం ఉద్యమించారు. వారి ఆవేదన గుర్తించి యూపీఏ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత దశాబ్ది కాలంలో పురోభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదు. గత పాలకులు అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమయ్యారు. ప్రజల సంక్షేమాన్ని కూడా పట్టించుకోలేదు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారు. రాష్ట్ర ఆవిర్భావ సమయానికి ఉన్న 77 వేల కోట్ల రూపాయల అప్పు... ఆరు లక్ష 71వేల 750 కోట్లకు చేరింది.' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

**బడ్జెట్ సమగ్ర స్వరూపం ఇదే**

మొత్తం బడ్జెట్ 2,91,159... రెవెన్యూ వ్యయం 2,20,945 కోట్లు... మూలధన వ్యయం 33,487...

**'తప్పుడు నిర్ణయాలు - నో రిజల్ట్స్'**

'గత పాలకులు తీసుకున్న తప్పుడు నిర్ణయాల కారణంగా సాగునీటి ప్రాజెక్టులు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. అవినీతి సొమ్మును ఏ కాల్వల ద్వారా పారించాలని గత పాలకులు పని చేశారు. దీంతో మన నీళ్లను మనం సమర్థంగా ఉపయోగించుకోలేకపోయాం. దీన్ని సరిదిద్దేందుకు ఈసారి నిధులు కేటాయించాం. అప్పులు పెరగడంతో రాష్ట్ర ఆర్థిక స్థితి ప్రమాదకర స్థాయికి చేరుకుంది. సొంత జాగీరులా మార్చేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. రాష్ట్రం ఏర్పడే నాటికి పరిపుష్టిగా ఉన్న రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చేశారు. ఉద్యోగులకు సరైన టైంలో జీతాలు ఇవ్వలేకపోతున్నాం. వాళ్లే కాకుండా ప్రభుత్వ పథకాలపై ఆధారపడిన వాళ్లు కూడా ఇబ్బంది పడుతున్నారు.' అని భట్టి పేర్కొన్నారు.

**ప్రభుత్వ రంగం.. కేటాయించిన నిధులు కోట్లలో**

1) వ్యవసాయ రంగం 72,659, 2) నీటిపారుదల రంగం 22,301, 3) విద్యా రంగం 21,292, 4) వైద్య ఆరోగ్య రంగం 11,468, 5) పారిశ్రామిక రంగం 2,762, 6) ఐటీ అభివృద్ధి కోసం 774, 7) స్త్రీ శిశు సంక్షేమ 2736, 8) విద్యుత్ రంగం 16,410, 9) హార్టీకల్చర్ ఆయిల్ పామ్ సాగు 737, 10) పశు సంవర్ధక రంగం 1980, 11) ప్రజాపంపిణీ వ్యవస్థ 3836, 12) పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి 29,816, 13) హైదరాబాద్ నగరాభివృద్ధి 10,000, 14) రీజనల్ రింగ్ రోడ్ 1525, 15) ఎస్సీ సంక్షేమం 33,124, 16) ఎస్టీ సంక్షేమం 17,056, 17) మైనార్టీ సంక్షేమం 3,003, 18) బీసీ సంక్షేమం 9,200, 19) అడవులు పర్యవరణ రక్షణ రంగం 1,064, 20) శాంతి భద్రతలు 9,564, 21) రోడ్లు, భవనాలకు 5,790.

## మహిళల్ని వేధిస్తే తాటతీస్తాం...

మీడియా ఉన్మాదులు పెరిగిపోయారని..ఎంతో మంది టీడీపీ నేతలపై దారుణమైన వ్యాఖ్యలు చేశారన్నారు. అధికార పార్టీ నేతలే వారిని ప్రోత్సహించారన్నారు. ఇక నుంచి ఎవరైనా అలాంటి పోస్టులు పెడితే.. కఠిన చర్యలు ఉంటాయని ప్రకటించారు. ఇలా వేధించే వారిని కట్టడి చేయడానికి ప్రత్యేక విభాగం పెట్టాలని నిర్ణయించారు. ఎన్డీఏపార్టీలకు చెందిన వారు కూడా మహిళపై ఎలాంటి పోస్టులు పెట్టవద్దన్నారు. రాజకీయ పార్టీలకు ఉన్న సోషల్ మీడియా సైన్యాల వల్ల మహిళా నేతలపై అరాచకమైన పోస్టులు పెట్టడం ఎక్కువైపోయింది. వైసీపీ హయాంలో ప్రభుత్వాన్ని విమర్శించిన వారందరిపై కేసులు పెట్టేవారు. అయితే వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు ఎంతగా పరిధి దాటి పోస్టులు పెట్టినా పోలీసులు పట్టించుకునేవారు కాదు. ఈ విషయంపై అప్పటి రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానితో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా నేతలు వంగలపూడి అనితతో పాటు గౌతు శీరిష వంటి వారు అనేక సార్లు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఎవరూ పట్టించుకోలేదు. ప్రభుత్వం మారిన తర్వాత కూడా వారు ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియా వేధింపులు ఎదుర్కొన్న వంగలపూడి అని ఇప్పుడు హోంమంత్రిగా ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వంగలపూడి అనిత గురించి వర్రా రవీంద్రా రెడ్డి అనే వ్యక్తి అత్యంత జుగుప్సాకరంగా పోస్టులు పెట్టేవారు. అలాగే మరికొంత మంది పెట్టే పోస్టులు దారుణంగా ఉన్నాయి. ఓ సారి అనిత.. అలా పోస్టులు పెట్టిన వ్యక్తి ఇంటికి వెళ్తే.. అనితపైనే కేసులు పెట్టారు. ఇక నుంచి అలాంటి పరిస్థితి ఏపీలో ఉండకూడదని.. ఏ పార్టీకి చెందిన నేతలపైనైనా సరే.. అసభ్య కర పోస్టులు పెట్టడానికి వీల్లేదన్నారు. లమహిళలపై టీడీపీ, జనేసన , జనసేనలకు చెందిన వారు కూడా ఎలాంటి తప్పుడు పోస్టులు పెట్టవద్దని స్పష్టం చేశారు . తప్పు చేస్తే కూటమి కార్యక్రతలనైనా వదిలేది లేదన్నారు. ఏపీలో ఇప్పటికీ పెద్ద ఎత్తన మహిళ్ళికించ పరిచే పోస్టులు పెడుతున్నారు. దారుణమైన కామెంట్స్ పెడుతున్నారు. అందకే టీడీపీ కార్యకర్తలు పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ హయాంలో అమలు చేసిన చట్టాలు ఇప్పుడు మారిపోయాయా అని టీడీపీ నేత వర్ల రామయ్య సోషల్ మీడియా వేదికగా డీజీపీని ప్రశ్నించారు కూడా.

## ఇది రైతు శత్రువు ప్రభుత్వం..

పంపకం పథకాన్ని మూసివేసినట్టు అర్థమవుతుంది. అట్టడుగు వర్గాల గొంతు కోసింది. దళిత బంధు ప్రస్తావన లేనే లేదు. ఇది చాలా దుర్మార్గం. దళిత సమాజం పట్ల నిర్లక్ష్యానికి, ఫ్యూడల్ విధానానికి ఇంత గొప్ప నిదర్శనం లేదు. మత్స్యకారులకు భరోసా లేదు. ఇందులో విశేషం ఏంటంటే.. అంకెలు వచ్చినప్పుడల్లా ఆర్థిక మంత్రి ఒత్తిఒత్తి పలకడం తప్ప కొత్తగా ఏం లేదు అని కేసీఆర్ పేర్కొన్నారు.అది ఆల్రెడీ ఉన్న స్కీమే..మహిళల పట్ల కూడా చాలా విషయాలు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉండే. ఏదో కొత్తగా లక్ష కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని చెప్పారు. దురదృష్టం ఏందంటే.. ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మేం కూడా కనీసం 6 నెలల సమయం ఇవ్వాలనుకున్నాం. నేను కూడా పెద్దగా శాసనసభకు రాలేదు. కానీ ఈ రోజు బడ్జెట్ చూస్తే.. ఏ ఒక్క పాలసీ ఫార్ములేషన్ జరగలేదు. రాష్ట్రానికి సంబంధించినటువంటి ఏ ఒక్క విషయంలోకూడా ఈ అర్భక ప్రభుత్వం ఇప్పటివరకు పాలసీ ఫార్ములేషన్ చేసినట్టుగా కనబడుతలేదు అని కేసీఆర్ తెలిపారు.

వ్యవసాయం విషయంలో మాకు స్పష్టమైన అవగాహన ఉండే. ఈ రాష్ట్రంలో వ్యవసాయ స్థిరికరణ జరగాలని, మేం రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. వీళ్లెమో ఎగ్గొడుతామని చెబుతున్నారు. రైతులకు ఇచ్చిన డబ్బును పాడు చేసినం.. చెడగొట్టినం.. దుర్వినియోగం చేసినం అనే పద్ధతిలో దురదృష్టకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అంటే ఇది పూర్తిగా రైతు శత్రువు ప్రభుత్వం అని తెలుస్తుంది. ధాన్యం కొనుగోలు చేయలేదు. విద్యుత్ సరఫరా చేయడం లేదు. నీళ్లు సరఫరా చేయడం లేదు. చాలా ఇబ్బందులు పెడుతున్నారు. ఇంకా రైతుబంధు, రైతుభరోసా ప్రస్తావనే లేదు. రైతుభరోసా ఎప్పుడు వేస్తారని మా ఎమ్మెల్యేలు అరిస్తే కనీసం సమాధానం చెప్పడం లేదు. కాబట్టి రైతులను ఈ ప్రభుత్వం వంచించింది. వృత్తి కార్మికులను వంచించింది అని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇండస్ట్రియల్ పాలసీ ఏమిటి..? ఏం లేదు వట్టిదే గ్యాస్.. ట్రాష్. ఇదేదో స్టోరీ టెల్లింగ్‌లాగా ఉంది తప్ప బడ్జెట్‌లాగా లేదు. రాష్ట్రంలో వ్యవసాయ పాలసీ ఏమిటి..? పారిశ్రామిక పాలసీ ఏమిటి..? ఐటీ పాలసీ ఏమిటి..? ఇంకా ఇతర అనేక పాలసీలు.. పేద వర్గాలకు సంబంధించిన పాలసీ ఏమిటి..? అనే ఏ ఒక్కదాని మీద కూడా స్పష్టత లేదు. అంత వట్టిదే గ్యాస్, ట్రాషే. చిల్లరమల్లర ప్లాట్‌ఫామ్స్ స్పీచ్ లాగా ఉంది తప్ప అది బడ్జెట్ ప్రసంగంలా లేదు. రాజకీయ సభల్లో చెప్పినట్టుగా ఉంది తప్ప ఏ ఒక్క పాలసీని కూడా నిర్దిష్టంగా ఈ పనిని మేం ఇలా సాధిస్తాం.. మా గోల్స్, టార్గెట్స్ ఇవి అనే పద్ధతి కానీ, పద్దు కానీ లేదు. ఇది పేదల బడ్జెట్ కాదు.. రైతుల బడ్జెట్ కాదు.. ఎవరి బడ్జెటో రేపు మీకు విశ్లేషణలో తెలుస్తది. భవిష్యత్‌లో బ్రహ్మాండంగా చీల్చి చెండాడబోతాం అని కేసీఆర్ తేల్చిచెప్పారు.

## కొత్త తరానికి అవకాశం

ఆయన తొలిసారి ప్రసంగించారు. ప్రమాదంలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కంటే పదవులు ముఖ్యం కాదని చెప్పారు. యువ గళం వినిపించడానికి ఇదే సరైన సమయమని వెల్లడించారు. అమెరికా రాజకీయాల్లో స్పష్టమైన విభజన కనిపిస్తోందని.. దానికి స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.నియంత, నిరంకుశుల కంటే కూడా దేశం గొప్పదంటూ పరోక్షంగా ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సమర్థురాలన్నారు. ఆమె అధ్యక్ష అభ్యర్థికి తగిన వ్యక్తి అని పునరుద్ఘాటించారు. డెమొక్రటిక్ పార్టీ నుంచి అధ్యక్ష అభ్యర్థిగా హారిస్ తగిన వ్యక్తి అని అన్నారు.అధ్యక్ష కార్యాలయాన్ని గౌరవిస్తానని చెప్పారు. అంతకంటే ఎక్కువగా దేశాన్ని ప్రేమిస్తున్నానని తెలిపారు. అమెరికా ప్రజలకు అధ్యక్షుడిగా పనిచేయడం తన జీవితంలో లభించిన గొప్ప గౌరవమని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ప్రజలంతా ఏకం కావాలని చెప్పారు. ఈ క్లిష్టమైన పరిస్థితుల్లో పార్టీని ఏకం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అధ్యక్షుడిగా, అమెరికా భవిష్యత్తు కోసం రెండోసారి ప్రెసిడెంట్‌గా పోటీ చేసే సామర్థ్యం తనకు ఉందని నమ్ముతున్నాని చెప్పారు. కానీ ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో ఏది అడ్డురాకూడదని విశ్వాసం వ్యక్తం చేస్తున్నానని వెల్లడించారు.

# 2,91,159 కోట్లతో భట్టి పద్దు



✍ జయభేరి, హైదరాబాద్, జూలై 25

తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో గురువారం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రూ.2,91,159 కోట్లతో పూర్తి పద్దును శాసనసభలో ప్రవేశపెట్టారు. మూలధన వ్యయం రూ.33,487 కోట్లుగా పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపై ఎక్కువ ఫోకస్ చేసిన ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా వ్యవసాయం రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఆర్థిక లోటు అంచనా రూ.49,255.41 కోట్లు కాగా.. ప్రాథమిక లోటు అంచనా రూ.31,525.63 కోట్లుగా ఉంది. రెవెన్యూ మిగులు అంచనా రూ.297.42 కోట్లు. అలాగే పన్ను ఆదాయం రూ.1,38,181.26 కోట్లు, పన్నేతర ఆదాయం రూ.35,208.44 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా రూ.26,216.28 కోట్లు, కేంద్రం గ్రాంట్లు 21,636.15 కోట్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాది రూ.57,112 కోట్ల అప్పులు తీసుకోవాలని ప్రతిపాదించారు. నిజాం షుగర్స్ తిరిగి ప్రారంభిస్తామని భట్టి తన బడ్జెట్ ప్రసంగంలో వివరించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆగస్ట్ 2 వరకూ కొనసాగనుండగా.. శుక్రవారం అసెంబ్లీకి సెలవు. ఈ నెల 27న బడ్జెట్‌పై చర్చ సాగనుంది.

**ఆరు గ్యారెంటీలకు నిధుల కేటాయింపులు**

**మహాలక్ష్మి ఉచిత రవాణా పథకం:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. ఇప్పటివరకూ 68.60 కోట్ల ప్రయాణాలను మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా చేశారు. పర్యవసానంగా వారికి రూ.2,351 కోట్లు ఆదా అయ్యింది. ఈ పథకానికి అయ్యే ఖర్చు RTCకి ప్రభుత్వం నెలవారీగా చెల్లిస్తుంది.

రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా ఇప్పటివరకూ 39,57,637 కుటుంబాలకు లబ్ది చేకూరింది. ప్రభుత్వం ఈ పథకానికి రూ.200 కోట్లు వెచ్చించగా.. ఈ బడ్జెట్‌లో రూ.723 కోట్లు ప్రతిపాదించారు.

గృహజ్యోతి పథకాన్ని ఈ ఏడాది మార్చి 1 నుంచి అమలు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పథకం జులై 15 నాటికి, 45,81,676 ఇళ్లల్లో వెలుగులు నింపిందని.. ఈ పథకం కింద డిస్కంలకు ప్రభుత్వం ఇప్పటివరకూ రూ.583.05 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ బడ్జెట్‌లో రూ.2,418 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు పేర్కొన్నారు.


ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలు ఇండ్లను కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించామని భట్టి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3,500 ఇండ్ల చొప్పున, మొత్తం 4,50,000 ఇండ్ల నిర్మాణానికి సహకారం అందించాలని నిర్ణయించామన్నారు. 'ఈ పథకం కింద నిర్మించే ఇండ్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంతో, ఆర్.సి.సి (RCC) కప్పుతో వంట గది, టాయిలెట్ సౌకర్యం కలిగి ఉంటాయి. 2 పడక గదుల ఇండ్ల పథకం క్రింద పూర్తైన ఇండ్లను త్వరలోనే కేటాయిస్తాం.' అని పేర్కొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలుకు ప్రాధాన్యం ఇవ్వడ సహా వ్యవసాయం, నీటి పారుదల రంగం, విద్య, వైద్యం, పారిశ్రామిక, ఐటీ అభివృద్ధి, విద్యుత్ రంగం, స్త్రీ శిశు సంక్షేమం, పశు సంవర్ధకం వంటి రంగాలపై సర్కారు ఎక్కువ ఫోకస్ చేసింది.

### అసెంబ్లీలో ఉన్న మూడోవంతు సభ్యులపై

# జగన్ అక్రమ కేసులు

### లా అండ్ ఆర్డర్ పై చంద్రబాబు శ్వేతపత్రం



✍ జయభేరి, విజయవాడ, జూలై 25:

జగన్ సీఎంగా ఉన్న సమయంలో రాష్ట్రం అంతా రావణ కాష్టంగా మారిందని చంద్రబాబు మండిపడ్డారు. అసెంబ్లీలో జగన్ హయాంలో శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కీలక ప్రకన చేశారు. ప్రతిపక్ష పార్టీల కార్యకలాపాలను నియంత్రించడానికి ఏకంగా జీవో 1 తీసుకు వచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ నేతల్ని బయటకు రాకుండా చేయడానికి ఇష్టం వచ్చినట్లుగా కేసులు నమోదు చేశారన్నారు. ఒక్క జేసీ ప్రభాకర్ రెడ్డిపై అరవైకిపైగా కేసులు పెట్టారన్నారు. ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వంలో కేసులు నమోదైన ఎమ్మెల్యేలు లేచి నిలబడాలని చంద్రబాబు కోరారు. సభలో ఉన్న వారిలో 80 శాతం మంది లేచి నిలబడ్డారు. ప్రతి ఒక్కరిపై కేసులు పెట్టారని.. కేసులు పెట్టి బయటకు రాకుండా చేద్దామనుకున్నారు... కానీ ప్రజలు అసెంబ్లీకి పంపారని చంద్రబాబు గుర్తు చేశారు. న్యాయం కోసం ఉద్యమం చేస్తున్న ఉపాధ్యాయులపైనా జర్నలిస్టులపైనా కేసులు పెట్టారన్నారు. తప్పుడు కేసులపై సమీక్షిస్తానని చంద్రబాబు ప్రకటించారు. గడిచిన ఐదేళ్లలో పెద్ద ఎత్తున మహిళలు మిస్సయ్యారని కానీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వైసీపీ పాలనలో ఎంతో మంది మానసికంగా, శారీరకంగా చాలా ఇబ్బందులు పడ్డారని వైసీపీ నేతలకు అండగా పోలీసులు ఉండడంతో చెలరేగిపోయారన్నారు. తనపైన కూడా అన్యాయంగా కేసులు పెట్టారన్నారు. తనపై 17 కేసులు, పవన్ కల్యాణ్‌పై 7 కేసులు పెట్టారని దాడులు జరిగినా సరే ఏమాత్రం భయపడలేదని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అమరావతి మహిళా రైతుల బాత్రూమ్‌లపై డ్రోన్లు ఎగరవేశారని .. జగన్ హెలికాప్టర్ లో వెళ్లినా.. పరదాలు కట్టారు.. చెట్లు కొట్టారని మండిపడ్డారు. ఏపీలో గంజాయి లేని గ్రామం లేదని గుర్తు చేశారు. ల ఒక్కసారైనా గంజాయిపై జగన్ సమీక్ష చేయలేదన్నారు. దేవాలయాలపై దాడులు చేశారు, దోపిడీలు చేశారు. జగన్ కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ఆడారు తప్ప ఏమీ చేయలేదని చంద్రబాబు విమర్శించారు. వైఎస్ జగన్ పాలనలో జరిగిన హత్యలు, అత్యాచారాలు, దాడులు, దోపిడీలు, నేరాలకు సంబంధించిన అంశాలను చంద్రబాబు వపర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కోడెల శివప్రసాద్ , రఘురామకృష్ణంరాజు, పవన్‌కల్యాణ్, అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు తదితరులపై ఘోరమైన కేసులు పెట్టి వేదించారన్నారు. తనపై రాళ్ల దాడి చేస్తే అలా చేయడం హక్కు అని అప్పటి డీజీపీ చెప్పారని గుర్తు చేశారు. ఆంగళ్లులో తనపైనే హత్యాయత్నం చేసి.. మళ్లీ తనపైనే అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారన్నారు. వైసీపీ ప్రభుత్వం న్యాయవ్యవస్థను కూడా వదల్లేదని ఆరోపించారు. 201924 మధ్య కాలంలో ప్రభుత్వమే హింసను ప్రేరేపించిందని..శాంతి భద్రతలు విఫలమయ్యారని వైసీపీ నేతలు ఢిల్లీలో నిరసన తెలుపడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీలో అన్ని రకాల కేసులపై ప్రత్యేకంగా వివరాలు ప్రదర్శించారు. లా అండ్ ఆర్డర్ పై మరో సెషన్ ప్రత్యేకంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరారు. వచ్చే సమావేశాల్లో ఈ అంశంపై సమగ్రమైన చర్చ నిర్వహించి .. అక్రమ కేసులు పెట్టిన అధికారులను శిక్షిద్దామని స్పష్టం చేశారు.


కైకలూరు బాలాజీ యాడ్స్ అధినేత ఈశ్వరరావు, సరోజినీ దేవి మనవడు
శ్యాం బాబుకు జన్మదిన
శుభాకాంక్షలు
ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ
నీ శ్రేయోభిలాషులు
తల్లిదండ్రులు: శ్రీనివాసరావు, తల్లి కళ్యాణి
బాబాయిలు, పిన్నమ్మలు, కుటుంబ సభ్యులు, మిత్రులు



# లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కిన ఎస్ఐ

✍ జయభేరి, భద్రాద్రి కొత్తగూడెం :

ఓ కేసు విషయంలో శ్రావణి అనే మహిళ నుండి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేసిన పాల్వంచ టౌన్ ఎస్ఐ బాణాల రాము. తన ఇంటి వద్ద రూ. 20 వేలు లంచం తీసుకుంటుండగా రాముని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

# ఏఐటీయూసీలో చేరిన గ్రామ సంఘ సహాయకులు

- సెర్ప్ లో పనిచేస్తున్న గ్రామ సంఘ సహాయకుల(వి.ఓ.ఏ) సమస్యలు పరిష్కరించాలి - ఏఐటీయూసీ డిమాండ్
- కనీస వేతన చట్టం అమలు చేయాలి
- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- ఉద్యోగ భద్రత కల్పించాలి



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)లో ఎన్నో ఏళ్ల నుంచి పని చేస్తున్నటువంటి వి.ఓ.ఏ (గ్రామ సంఘ నాయకులు)ల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉంది. ఏ ప్రభుత్వం మారినా గ్రామ సంఘ సహాయకుల బతుకులు మారడం లేదు. ఈరోజు దేవరకొండ లో ఏఐటీయూసీలో చేరిన గ్రామ సంఘ నాయకులు(వివోఏ) యూనియన్ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి నూనె రామస్వామి పల్లా దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో మహిళలతో సంఘాలను ఏర్పాటు చేసి వారితో సమావేశాలు ఏర్పాటు చేసి పొదుపు సంఘాల ఏర్పాటుకు పాటుపడి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయుటలో క్రియాశీల పాత్ర పోషిస్తున్నటువంటి వివోఏ ల బ్రతుకులు ఆర్థికంగా దిగజారిపోయాయని అన్నారు. వారు చేస్తున్న పనికి వారికి ఇచ్చే జీతానికి పొంతన లేకుండా పోయిందని,ఎన్ని ప్రభుత్వాలు మారిన వారి జీవితాల్లో వెలుగు నింపే జ్యోతి లేకుండా పోయిందని అన్నారు. ఈ వివోఏ లదే కీలక పాత్ర ఉంటుందని,అదే కాకుండా వీరికి ఆన్లైన్ పనులు కూడా అప్పజెప్పడం జరుగుతుందని తెలిపారు.ఈ ఆన్లైన్ పనులు ప్రభుత్వం చేపించుకుంటుంది కానీ వారికి ఎటువంటి ఎటువంటి మొబైల్ ఫోన్లు గాని రీచార్జి గాని టిఏ,డిఏలు గాని ఇచ్చిన దాఖలాల లేవని,వారి సొంత డబ్బులతోనే రీఛార్జ్ చేయించుకొని ఈ ఆన్లైన్ పని చేయాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని పనులు చేస్తున్న వారికి ఇచ్చే జీతం మాత్రం 5000 రూపాయలు మాత్రమేనని,ఈ రోజుల్లో పెన్షన్ తీసుకునే వాళ్లకే 4000 ఇస్తున్నారని, కానీ గ్రామస్థాయిలో ఇంత కష్టపడి పనిచేస్తున్న వారికి ఇచ్చే జీతం మాత్రం 5000 ఈ జీతం తో కుటుంబ పోషణ ఎంత భారంగా మారుతుందని అన్నరు. అందుకే కార్మికుల, శ్రామికుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పనికి సమాన వేతనం అనే చట్టాన్ని రూపొందించారని గుర్తు చేశారు.కానీ ఈ చట్టాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఉద్యమాలు చేసి మా హక్కులను కాపాడుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, కోశాధికారి జె వెంకట్ రాములు, నగేష్,బద్రు,కృష్ణమ్మ, మల్లీశ్వరి, వెంకటేష్,కళ్లెం శంకర్, వెంకటేష్, దశరథ్ మద్ది వెంకటయ్య లక్ష్మణ్, జంగమ్మ,తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని, అధ్యక్షులుగా కలగవని నగేష్, ఉపాధ్యక్షులుగా నేనావత్ బద్రు, ఉప్పునూతల జంగమ్మా, ప్రధాన కార్యదర్శిగా నాగుల కృష్ణమ్మ, సహాయ కార్యదర్శిగా దశరథ, దర్శనం మల్లేశ్వరి, మద్ది వెంకటయ్య, కోశాధికారిగా కోరెక్క చెన్నయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని అన్నారు.



## కేటీఆర్ ను కలసిన బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్ రెడ్డి

**జయభేరి, జులై 25:**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను శామీర్ పేట్ మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మేడిగడ్డ సందర్శనకు వెళ్తున్న కేటీఆర్ శామీర్ పేట్ మండలం అలియాబాద్ చౌరస్తా లోని సీఎం ఆర్ కన్వెన్షన్ హాలు వద్ద కేటీఆర్ ను కలిశారు. కాగా ఇటీవల కేటీఆర్ జన్మదినం జరుపుకున్న సంధర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

## హోటలల్లో డెమోస్టిక్ సిలిండర్ వాడితే కఠినచర్యలు తీసుకుంటాం



**జయభేరి, జులై 25 :**

గృహ అవసరం కొరకు ఉపయోగించే సిలెండర్లను జనగామ పట్టణములోని వివిధ హొటల్ లలో వినియోగిస్తున్న విషయాన్ని తెలుసుకొని జిల్లా పౌరసరఫరాల అధికారి యం.రోజా రాణి ఆధ్వర్యంలో అట్టి సిలెండర్ లను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు డి.టి ఇ. శ్రీనివాసు, జి.దేవా తనిఖీ చేసి 26 సిలిండర్లు పట్టుకొని జనగామ లోని శ్రీ వీరభద్ర గ్యాస్ ఏజెన్సీ వారికి తగు భద్రత నిమిత్తం తదుపరి ఉత్తర్వులు అందేవరకు భద్రపరించేందుకు తరలించారు. గృహ అవసరాల కోసం ఉపయోగించే సిలెండర్లను హోటల్, బిర్యానీ హబ్, బిర్యానీ పాయింట్లు లాంటి వ్యాపార అవసరాలకి ఉపయోగించరాదని, అలా ఉపయోగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్బంగా జిల్లా పౌరసరఫరాల అధికారిణి హెచ్చరించారు.

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసిన బీజేపీ



**జయభేరి, జులై 25:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకి మొండి చూపించడం జరిగింది. ను ఎన్నికల ప్రచారంలో గాడిద గుడ్డుతో ప్రచారం చేసినటువంటి రేవంత్ రెడ్డి ఈరోజు ఉమ్మడి వరంగల్ జిల్లాకి గాడిద గుడ్డుని చూపించడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పదిమంది ఎమ్మెల్యేలను ఇస్తే ఈరోజు ఉమ్మడి వరంగల్ జిల్లాకి బడ్జెట్లో ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా విచారకరం. ఈ బడ్జెట్ పూర్తిగా కొత్త సీసాలో పాతసారగానే ఉన్నది తప్ప వరంగల్ జిల్లాకి ఓనగూరిన ప్రయోజనం ఏది కూడా లేదు దీనికి నిరసనగా జనగామ పట్టణంలోని ఆర్టీసీ చౌరస్తాలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ దశమంత రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్బంగా పోలీసులతో తోపులట జరిగి అరెస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శోభన బోయిన శివరాజ్ యాదవ్. భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, నాయకులు దేవరాయ ఎల్లయ్య, సౌడ రమేష్, ఉడుగుల రమేష్, బిజెవై ఎమ్ నాయకులు నర్శిహ్మా రెడ్డి, మహిపాల్, ఉల్లెగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల కోసం ఎదురుచూపులు



**జయభేరి, మేడ్చల్ :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఠంచనుగా సమయానికి పెన్షన్లు ఇస్తామన్న రేవంత్ హామీ మాటలకే పరిమితమైందని గుండ్లపోచంపల్లి 14వ వార్డు కౌన్సిలర్ అమరం హేమంత్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆసరా పింఛన్‌తోనే బతుకుతున్న వృద్ధులు, దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో గడ్డుకాలం వచ్చిందని హేమంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడూ నెలలు గడుస్తున్నా సమయానికి పెన్షన్లు రాక వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడని కానీ గద్దెనెక్కిన కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పెన్షన్ అందుకుంటున్న లబ్ధిదారులను గాలికి వదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతినెల సమయానికి పెన్షన్లు రాకపోవడంతో వృద్ధులు పోస్ట్ అఫీస్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఇప్పటికైనా లబ్ధిదారులకు సమయానికి పెన్షన్లు అందజేయాలని కౌన్సిలర్ అమరం హేమంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## సబ్బండ వర్గాలకు న్యాయం చేసే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

- కౌన్సిలర్ కౌడే మహేష్

**జయభేరి, మేడ్చల్:**

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్ సబ్బండ వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉందని, ప్రజా రంజక బడ్జెట్ ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలుతో పాటు,పేద బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ఈ బడ్జెట్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ విధ్వంసం నుండి ఇప్పుడిపుడే తెలంగాణ కోలుకుంటుందన్నారు. ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి మరింత ఉపశమనం కలిగిందని, ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథాన ముందుకు సాగడానికి ఈ బడ్జెట్ ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించి, ప్రజారంజక బడ్జెట్ ని ప్రవేశ పెట్టిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే ని కలిసిన కాలనీ నూతన కార్య వర్గం



**జయభేరి, కాప్రా :**

ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీ లక్ష్మి నరసింహా స్వామి కాలనీ న్యూతన కార్యవర్గ సభ్యులు కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని, కాలనీ అభివృద్ధికి అవసరమైతే, సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీ లోని సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో BRS నాయకులు మహేష్ గౌడ్ కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ నరసింహ, జె సుధాకర్, ట్రెజరర్ శ్రీనివాస్, పరమేష్ చారి, దాము, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న కుంభం

**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ సచివాలయంలో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఐటి మంత్రి దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కార్పొరేటర్ కుంభం కిరణ్ రెడ్డి, కోఆప్షన్ మెంబర్లు రంగా బ్రాహ్మణ్ణ గౌడ్, అంజెల్ ప్రభాకర్ కి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని సమస్యలపై పై చేర్చించగా.. దానికి మంత్రి సానుకూలంగా స్పందించారు. అలాగే ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరగబోయే బోనాల పండుగకు మేయర్, కార్పొరేటర్లు కలిసి మంత్రిని ఆహ్వానించడం జరిగింది.



## సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలి

**జయభేరి, మేడిపల్లి :**

రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ గురువారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.






## కాసులు కురిపించిన వాహనాల నెంబర్లు

**జయభేరి, హైదరాబాద్, జూలై 25:**

ప్రజల్లో ఫ్యాన్సీ నెంబర్లకు ఉండే క్రేజ్ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అచ్చొచ్చే నెంబర్ అనో, న్యూమరాలజీ ప్రకారమో తమకు నచ్చిన నెంబర్‌ను ఎంచుకోవాలని ఆశపడుతుంటారు. అందరిలో ప్రత్యేకంగా నిలవాలని కోరుకుంటారు. ఇందుకోసం ఎంత ఖర్చు అయినా పర్లేదని భావిస్తుంటారు. అలాంటి వారి కోసమే రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీఏ) వేలంపాట నిర్వహిస్తుందని తెలిసిందే.ఇందులో భాగంగానే పలు ఫ్యాన్సీ నెంబర్లను ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేస్తుంటారు. తాజాగా జరిగిన వేలంలో అత్యధిక ధరకు ఫ్యాన్సీ నెంబర్లను సొంతం చేసుకున్నారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లోని రవాణా కార్యాలయంలో నిర్వహించిన వేలంపాటలో ఫ్యాన్సీ నెంబర్లను భారీ మొత్తానికి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంపాట ద్వారా ప్రభుత్వానికి ఏకంగా రూ. 51,17,514 సమకూరడం గమనార్హం. దీనిబట్టే ఫ్యాన్సీ నెంబర్లకు ఉన్న క్రేజ్ ఎలాంటిదో అర్థమవుతోంది.ఈ వేలంపాటలో భాగంగా టీజీ 09 A 9999 నెంబర్‌ను ఏకంగా రూ. 19,51,111కి సొంతం చేసుకున్నారు. హానర్స్ డెవపలర్స్ అనే సంస్థ ఈ నెంబర్‌ను సొంతం చసుకుంది. ఇక కొత్త ప్రారంభమైన టీజీ 09 B 0001 నెంబర్‌ను ఎన్‌జీ మైండ్ ఫ్రేమ్ అనే సంస్థ రూ. 8.25 లక్షలకు దక్కించుకుంది. అలాగే TG 09 B 0009 నెంబర్‌ను రూ 6,66,666కి, TG 09 B 0006 నెంబర్‌ని రూ 2,91,166కి, టిజి 09 బి 0005 రూ. 2,50,149 అలాగే టిజి 09 బి 0019 నెంబర్‌ని రూ. 1,30,000 దక్కించుకున్నట్లు అధికారులు తెలిపారు.

# తెలంగాణకు గుడ్ న్యూస్

- ప్రతి మండలానికి ఓ ఇంటర్నేషనల్ స్కూల్

**జయభేరి, హైదరాబాద్:**



ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులపై సీఎం రేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అందులో భాగంగానే మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న తరువాత అక్కడి లాబీలో భట్టి మీడియా చిట్ చాట్‌లో మాట్లాడారు విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్నామని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులపై సీఎం రేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అందులో భాగంగానే మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న తరువాత అక్కడి లాబీలో భట్టి మీడియా చిట్ చాట్‌లో మాట్లాడారు విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మించే యోచనలో ఉన్నట్లు తెలిపారు. అలాగే అంగన్ వాడీలను ప్లే స్కూల్ తరహాలో మార్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్లే స్కూల్ తరహాలో 3వ తరగతి వరకు అంగన్ వాడీలలో విద్యనందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతీ అంగన్ వాడీలలో విద్యాబోధనకు ఒక టీచర్‌ను నియమించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

అయితే అందులో అంగన్వాడీ ఉద్యోగుల సపరేటు, 3 వరకు చెప్పే టీచర్లు సపరేటుగా నియమిస్తామన్నారు. ఈ అంశంపై గతంలో సీఎం రేవంత్ రెడ్డి, మేధావులతో చర్చించారన్న సంగతి గుర్తు చేశారు. 4 నుంచి 12 వరకు సెమీ, రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ స్కూల్స్‌కు వెళ్లేందుకు విద్యార్థులకు ఉచిత రవాణా సదుపాయం కల్పించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు చెప్పారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌తో సమాంతరంగా సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. మండలానికి 3 చొప్పున సెమీ అండ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తీసుకొస్తామన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. మొన్న జరిగిన బాసర ఐఐటీ ఘటన దురదృష్టకరం అన్నారు. బాసరలో ఐఐటీలో మత్తు పదార్థాలు అదుబాటులోకి రావడాన్ని ఖండిస్తున్నానన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని తాము అడిగామని.. కేంద్రం మొండి చెయ్యి చూపిందన్నారు.



## వీధి కుక్కల దాడిలో గాయపడిన బాలుడు

**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లిలో బుధవారం వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు గగన్(4)ను మేడ్చల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ పరామర్శించారు. అక్కడి డాక్టర్లతో మాట్లాడి బాలుడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాలుడి తల్లి దండ్రులకు ధైర్యం చెప్పి ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## బాలుడిపై వీధి కుక్కల దాడి బాధాకరం

- బాలుడి తల్లిదండ్రులకు ఆర్థికసాయం అందజేసిన చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి




**జయభేరి, మేడ్చల్ :**

ఇంటి బయట ఆడుకుంటున్న బాలుడిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరచడం బాధాకరమని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్టాన్ని చెందిన గలేష్, సుప్రీత దంపతుల కుమారుడు గగన్(4)ను బుధవారం గుండ్లపోచంపల్లిలోని ప్రెస్టీజ్ గ్రీన్ వెంచర్ లో ఇంటి బయట ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు తీవ్రంగా దాడిచేశాయి. దింతో బాలుడిని నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ శ్రీహరి గురువారం చికిత్స పొందుతున్న బాలుడిని పరామర్శించారు. అక్కడి వైద్యులను అడిగి గాయపడిన గగన్ ఆరోగ్య పరిస్థితిని తెలుసున్నారు. బాలుడి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి ఖర్చుల కోసం రూ.15 వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. అనంతరం చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో కుక్కల బెడద లేకుండా ఇప్పటికే బ్లూక్రాస్ ఆఫ్ హైదరాబాద్ సహకారంతో చర్యలు చేపట్టామని, ఇలాంటి సంఘటనలు మరోసారి జరగకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ శ్రీహరి, మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన భాస్కర్ యాదవ్



**జయభేరి, మేడ్చల్ :**

మేడిగడ్డ సందర్శనకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి అలియాబాద్ పిస్తాహౌస్ వద్ద మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ మరియు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, భాస్కర్ యాదవ్ కలిశారు . పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. నాయకులు ఒగ్గు శంకర్, రవి కిషోర్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో బోనాల సందడి



**జయభేరి, మేడ్చల్ :**

అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మేడ్చల్ డిలో మేనేజర్ ఎ.సుధాకర్ అన్నారు. గురువారం ఆషాఢ మాసం సందర్భంగా మేడ్చల్ డిపోలో బోనాల పండుగను ఆర్టీసీ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు. ఈ వేడుకల్లో డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావు, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహాలత, మహిళలు తదితరులు పాల్గొన్నారు .

## అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం



**కరీంనగర్ :**

శ్రీ ప్రఫుల్ దేశాయ్ అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ఇంచార్జి కమీషనర్ కరీంనగర్ ని కలసి వినతి పత్రం పద్మనగర్ మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, సమర్పించడం జరిగినది. మినరల్ వాటర్ ప్లాంట్ ను తిరిగి ప్రాభించాలని, ప్రజలందరికి అందుబాటులోకి తేవాలని కోరడం జరిగింది. కొన్ని సంవత్సరాలనుండి పద్మనగర్ మరియు రాంనగర్ ప్రజలు చాలా మంది వచ్చి మినరల్ వాటర్ క్యానుల్ ప్రతి రోజు తీసుకొని వెళ్ళేవారు. గ్రామ పంచాయతీ భవనము లో ప్రారభించిన నుండి 20లీటర్ల క్యానును కేవలం రోజుకు 2రూపాయలకు నింపేవాళ్ళము (నెలకు 60రూపాయలు). ఆలా 8 సంవత్సరాలు సరఫరా చేసినాము. మున్సిపల్ లో విలీనం అయినా తరువాత నెలకు 100 రూపాయలకు 30 క్యానులు ఇచ్చారు. జనవరి 2023 సంవత్సరము వరకు నడిపినారు. ప్రస్తుతం ఆ రూమ్ కాలిగానే వున్నది.. ఆ రూమును స్టోర్ రూమ్ గా వాడుతున్నారు. ఆ రూములో మినలర్ వాటర్ ప్లాంట్ కు సంబంధించిన వాటర్ ట్యాంక్ లు అలాగే వున్నవి. కావున మినరల్ వాటర్ ప్లాంటును తిరిగి తొందరగా ప్రారంబించాలని కోరడం జరిగినది. నాతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీటీసీ మడుపు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్

**జయభేరి, దేవరకొండ :**




కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సుప్రభాతాన్ని తన వెగిలిమాటలతో ఉటంకిస్తూ హిందూ ధర్మాన్ని, హిందువుల వివాహ సమయంలో చదివే వేదమంత్రాలను సైతం తప్పుపడుతూ కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించిన నాస్తికవాదం ముసుగులో ఉన్న మతతత్వ వాది కదిరే కృష్ణపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ అన్నారు. స్థానిక దేవరకొండ పోలీసు స్టేషన్లో అతడి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని స్థానిక సిఐ BJYM పట్టణ అధ్యక్షులు గుండాల అంజి కంప్లైంట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఏప్రిల్ 13వ తేదీన ఇబ్రహీంపట్నంలో పూలే అంబేద్కర్ జాతర పేరుతో జరిగిన జిల్లా సదస్సులో కదిరే కృష్ణ మాట్లాడిన మాటలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని, నాస్తిక వాదం ముసుగులో కేవలం హిందుత్వ పై దాడికి ప్రయత్నిస్తున్న ఇటువంటి వెధవలకు రాబోయే రోజుల్లో హిందువులంతా తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ప్రతి పనికిమాలిన వెధవ మీడియాలో కనిపించడం కోసం తన సొంత ఇమేజ్ పెంచుకోవడం కోసం హిందుత్వాన్ని హిందూ ఆచార పద్ధతులను, హిందూ దేవి దేవతలను చులకనగా మాట్లాడడం పరిపాటిగా మారిందని అన్నారు. నాస్తికవాదం ముసుగులో కేవలం హిందుత్వ పై జరిగే దాడులను హిందూ సమాజం తప్పక తిప్పికొడుతుందని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసే పనికిమాలిన వెధవలపై కఠిన చర్యలు తీసుకోవాలని వెంటనే కదిరే కృష్ణ పై కేసు నమోదు చేసి అతడిని అరెస్టు చేయాలని అన్నారు నాస్తిక వాదం ముసుగులో జరిపే ఇటువంటి సమావేశాలకు పోలీసు శాఖ అనుమతులు ఇవ్వకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్, రెడ్డి శంకర్, చండీశ్వర్,శేఖర్ రెడ్డి,అర్థం రమేష్,గడ్డం శివ,విజయ్,నాగేంద్ర,బాలు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ఆదేశానుసారం ఫీవర్ సర్వే సమావేశం

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపాలిటీ కార్యాలయంలో కమీషనర్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఫీవర్ సర్వే చేయుటకు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్ ఓ డా.కేస రవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తేది. 26.07.2024 నుండి మెప్మా మరియు హెల్త్ డిపార్ట్మెంట్ వారితో ఇంటింటి ఫీవర్ సర్వే చేయనున్నట్లు, అదే విధంగా కేస్ స్టడీ మొత్తం వివరాలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు ఇంట్లో నీరు నిల్వ ఉండే డబ్బాలు, పూల కుండీలు, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు., నీటి నిల్వ లోనే డెంగ్యూ దోమలు గుడ్లు పెట్టడం, గుడ్డు లార్వా దశలోకి వచ్చే వరకు నీటిలోనే ఉంటుందని తెలిపారు. ఈ దోమల వలన జ్వరాలు వస్తాయని, రాకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఇట్టి సమావేశం లో హెల్త్ డిపార్ట్మెంట్ డా. అతియా అంజుమ్, డా. కీర్తి శ్రీ, నరహరి, ఖలీం, లింగయ్య, మెప్మా టి. ఎమ్. సి. జగమంతు, ఆర్ పి లు, ఆశా వర్కర్స్, ఏ ఎన్ ఎమ్ లు, మునిసిపల్ రవికుమార్, రమాకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ జీవితంలో బదిలీ సహజం

- పదోన్నతి, బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం
- ఉపాధ్యాయులందరూ ఉత్తమ సేవలందించి, భవిష్యత్తులోనూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు గురువారం ఆత్మీయ వీడ్కోలు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు పాల్గొని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శాలువలతో పూలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీ సహజమని బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాఠశాలకు ఎనలేని సేవలు చేసారని,మంచి ఫలితాలు తీసుకవచ్చారని, అందరు గర్వించే మంచి దేశభక్తి, జాతీయ భావాలు కలిగిన విద్యార్థులను తయారు చేసారని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయు సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధి మరియు విద్యార్థుల పట్ల బాధ్యతగా విధులు నిర్వహించాలని తెలిపారు.ఉపాధ్యాయులందరూ ఉత్తమ సేవలందించి, భవిష్యత్తులోనూ ఉన్నత శిఖరాలకు చేరుకుని, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఒకరి కొకరు తమ జ్ఞానపకాలను గుర్తుచేసుకున్నారు.ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు, పెద్దన్న, సంతోష్ రెడ్డి, కొర్ర లోక్య నాయక్, చంద్రయ్య,అబిద్ అలీ, గోవర్ధన్,నాగేశ్వరరావు, జాను, కళ్యాణి, నాగమణి, మంజుల,వాణి, అమీర్ అలీ, భాగ్యలక్ష్మి, అరుణకుమారి, హబ్సిబా, వినయ్ కుమార్, నాగరాజు, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో

- 26, 27, 28 తేదీల్లో జరగబోవు పోస్టర్ను కొండమల్లేపల్లి ఎస్సై చేతులమీదుగా రిలీజ్



**జయభేరి, కొండమల్లేపల్లి :**

కొండమల్లేపల్లి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఫోటో ట్రేడ్ ఎక్స్పో 26, 27, 28 తేదీల్లో జరగబోవు పోస్టర్ను కొండమల్లేపల్లి ఎస్సై చేతులమీదుగా రిలీజ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు Sd.పాష అధ్యక్షులు గంధం సురేష్ కోశాధికారి బుడిగ శంకర్ గౌడ్, ఫోటోగ్రఫీ కుటుంబ సభ్యులు శ్రీనివాస్, వెంకట్, రాజు, పరమేష్, రాకేష్, కిరణ్, రమేష్, మహేష్, మురళి, కేశవరెడ్డి, లింగం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 14 సంవత్సరాలుగా విసిగిపోయాం


**జయభేరి, మేడిపల్లి :**



కత్తుల ముత్యాలు గురువారం ఒక ప్రెస్ మీట్ రిలీజ్ చేస్తూ మా వేస్ట్ క్రాంతి కాలనీ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబరు 2812024 చెల్లదు అంటూ చెప్తూ స్థానిక కార్పొరేటర్ హరి శంకర్ రెడ్డి మా కాలనీలో చిచ్చు పెడుతున్నారు అంటూ ఒక పేపర్ ప్రకటన ఇవ్వడం జరిగింది. దీనిని మేము మా వేస్ట్ క్రాంతి కాలనీ కల్చర్ అసోసియేషన్ సభ్యులం తీవ్రంగా ఖండిస్తున్నాం.ఎందుకు అంటే మేము కాలనీ ఏర్పాటు చేసుకోవడానికి ముత్యాలు గారు బాధ్యులు.ఎందుకంటే ఏనాడు 14 సంవత్సరాల నుంచి మా కాలనీ సభ్యులను పలకరించి గాని, మమ్ములను పట్టించుకోలేదు. క్రాంతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగ మా సాధక బాధకాలు, మా కష్ట సుఖాలకు, మంచి చెడు ఏనాడు పట్టించుకున్న రోజులు లేవ్వ ,అందుకే మేము ఈరోజు అందరం ఐకమత్యంగా అయ్యి 75 మందిమీ కూర్చొని ఆలోచించి అసోసియేషన్ ఏర్పాటు మా సొంతంగా చేసుకున్నాము. దీనికి మీ కాంతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎలాంటిది అభ్యంతరాలు మేము చెప్తలేము. మీ కాలనీ విషయాల గురించి మాకేం ఇబ్బంది లేదు కానీ, మేము మా గురించి ఒక కాలనీ అభివృద్ధి గురించి సొసైటీ తయారు చేసుకున్నాం.. దీనికి కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి ప్రమేయం ఏమాత్రం అంటే ఏమాత్రం లేదు. మీరు అనవసరంగా అతనిని బాధునం చేయడనికే ఇలా కార్పొరేటర్ గారు విడదీశారు అని చెప్తున్నారు, దీనిని మేము త్రివంగా ఖండిస్తున్నాం.. మాకు మా కాలనీకి కార్పొరేటర్ హరి శంకర్ రెడ్డి గారు చాలా అభివృద్ధి పనులు చేస్తూ డెవలప్మెంట్ చేస్తూ మమ్మల్ని అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రేమగా ఉన్నారు, కానీ ఏలాంటి తప్పుడు సలహాలు మాకు ఎప్పుడూ ఇవ్వలేదు మేమే మీతోని విసిగిపోయి స్వచ్ఛందంగా వెస్ట్ క్రాంతి కాలనీ అసోసియేషన్ పెట్టుకున్నాం. ఈరోజుల్లో రాష్ట్రాలు విడిపోయాయి జిల్లాలు విడిపోయాయి కాలనీలు విడిపోయాయి కుటుంబాలు విడిపోతున్నాయి ఒక కాలనీ నుంచి మేము విడిపోతే ఇది సరికాదు అని చెప్పడానికి ముత్యాలుకి ఎలాంటి అధికారం లేదు. కార్యక్రమంలో అధ్యక్షులు భక్తిశ్వర్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, ఉపాధ్యక్షులు కృష్ణయ్య గౌడ్ రాఘవేందర్ రెడ్డి, చక్రపాణి, మారయ్య, సత్యనారాయణ గౌడ్, సురేందర్ రెడ్డి, సుధాకర్, శివరాజ్, శ్రీనివాస్, నాని రవి పాల్గొన్నారు.


## శ్రీ రేణుకా ఎల్లమ్మ టెంపుల్ ప్రత్యేక పూజ

- ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

రామాంతపూర్ డివిజన్ భరత్ నగర్ శ్రీ రేణుకా ఎల్లమ్మ టెంపుల్ ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గోన్నారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు, సాయి జేన్ శేకర్, రాజు యాదవ్, సురం శంకర్, బోసాని పవన్, మందపాటి శ్రీనివాస్ రెడ్డి, రాజు, సంతోష్, ప్రవీణ్ యాదవ్ కాలనీ వాసులు తదితరులు పాల్గోన్నారు.




# విజయ్ సినిమాలో శ్రుతిహాసన్

శ్రుతిహాసన్ హీరోయిన్‌గా 15ఏండ్లు పూర్తి చేసుకుంది. ఆమె కథానాయికగా నటించిన తొలి సినిమా 'లక్' విడుదలై సరిగ్గా 15 ఏండ్లయింది. స్టార్‌కిడ్‌గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చినా.. నిలదొక్కుకోవడానికి శ్రుతిహాసన్ చేసిన శ్రమ సాధారణమైనదికాదు. ప్రస్తుతం ఆమె చేతిలో నాలుగైదు సినిమాలున్నాయి. ఇదిలావుంటే విజయ్ 'GOAT' సినిమాలో శ్రుతిహాసన్ భాగం అయ్యింది. ఇందులో మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. మరి శ్రుతిహాసన్ పాత్ర ఏంటి? అనుకుంటున్నారా! ఇందులో శ్రుతి నటించలేదు. ఈ సినిమాకోసం ఓ పాటను పాడింది. సంగీత దర్శకుడు యువన్‌శంకర్‌రాజా ఆమెతో ఈ సినిమాలో ఓ పాటను పాడించారు. మరో పదిరోజుల్లో ఈ పాటను విడుదల చేయనున్నట్టు చిత్ర యూనిట్ ప్రకటించింది. తండ్రి కమల్‌హాసన్ మాదిరిగానే శ్రుతిహాసన్ కూడా బహుముఖ ప్రజ్ఞాశాలి. ఓ వైపు నటిగా, మరోవైపు గాయనిగా క్షణం తీరిక లేకుండా గడుపుతున్నది శ్రుతిహాసన్. రీసెంట్‌గా దర్శకుడు లోకేష్ కనకరాజ్‌తో కలిసి కూడా ఓ పాట పాడిందామె. ఆ పాటకు మంచి స్పందన వస్తున్నది.






# అప్పుడు విజయ్‌ని చూసి భయపడ్డా..

వెండితెరపై హిట్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు అగ్ర తారలు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న. వీరిద్దరి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీకి యువత ఫిదా అవుతుంటారు. గీతగోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాల్లో ఈ జంట కలిసి నటించిన విషయం తెలిసిందే. విజయ్ దేవరకొండ కుటుంబంతో రష్మిక సన్నిహితంగా ఉంటుంది. దాంతో వారిద్దరు ప్రేమలో ఉన్నారంటూ ప్రచారం జరిగింది. అయితే ఆ వార్తలను విజయ్, రష్మిక అనేక సందర్భాల్లో ఖండించారు. తమ మధ్య ఎలాంటి రిలేషన్ లేదని, ఇద్దరం బెస్ట్‌ఫ్రెండ్స్ మాత్రమే అని చెప్పారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'గీత గోవిందం' సినిమా షూటింగ్ రోజులను గుర్తుచేసుకుంది రష్మిక. విజయ్‌తో కలిసి నటించేందుకు తొలుత కాస్త భయపడ్డానని చెప్పింది. ఆమె మాట్లాడుతూ 'కొత్త వ్యక్తులతో నేను అంత త్వరగా కలిసిపోలేను. వారితో మాట్లాడాలంటే ఇబ్బందిగా అనిపిస్తుంది. అందుకే 'గీత గోవిందం' సెట్‌లో తొలిసారి విజయ్‌తో కలిసి నటించేందుకు భయపడ్డా. అతని వ్యక్తిత్వం తెలిసే కొద్ది మంచి ఫ్రెండ్స్‌గా మారిపోయాం. విజయ్ చాలా కూల్‌గా ఉంటాడు. ఆయన సెట్‌లో ఉంటే అందరిలో పాజిటివ్ ఎనర్జీని నింపుతాడు' అని చెప్పింది.

# ఆ లోటును పూడ్చుకుంటారా?

దాదాపు అందరు హీరోలతోనూ సినిమాలు తీసిన దిల్‌రాజుకు బాలకృష్ణతో సినిమా చేయలేదన్న లోటు ఇంకా అలాగే ఉంది. ఆ లోటును భర్తీ చేసుకునేందుకు బలంగానే ప్రయత్నాలు మొదలుపెట్టారట దిల్‌రాజు. బాలకృష్ణకోసం ఓ యువ దర్శకుడు తయారు చేసుకున్న కథ దిల్‌రాజుకు విపరీతంగా నచ్చేసిందట. దాంతో ఆ యువ దర్శకుడ్ని బాలకృష్ణ చిన్న కుమార్తె తేజశ్విని వద్దకు తీసుకెళ్లి, ఆ కథను చెప్పించారట దిల్‌రాజు. గత రెండేళ్లుగా తండ్రికి సంబంధించిన వృత్తిగత అంశాలన్నీ తేజస్విని దగ్గరుండి చూసుకుంటున్న విషయం తెలిసిందే. దిల్‌రాజుకు నచ్చినట్టే తేజస్వినికి కూడా ఆ కథ బాగా నచ్చి, 'ప్రొసీడ్' అన్నారట. త్వరలోనే బాలయ్యకు ఆ యువదర్శకుడు ఫైనల్ నేరేషన్ ఇవ్వనున్నట్టు విశ్వసనీయ సమాచారం. అయితే.. దిల్ రాజు క్యాంప్ ఆ దర్శకుడి పేరును గోప్యంగా ఉంచారని తెలుస్తున్నది. బాలయ్యకు కూడా కథ నచ్చితే 'ఎన్బీకే 110' ఇదే కావచ్చు. మరి ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు కన్ఫర్మ్ అవుతుందో చూడాలి.





# మిస్టర్ బచ్చన్.. బొమ్మ సోకులో బొంబాయి జాతరే

రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. హరీష్‌శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ నిర్మాత. ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్ వేగవంతం చేశారు. గురువారం సెకండ్ సింగిల్ 'రెప్పల్ డప్పుల్'ను విడుదల చేశారు. 'బొమ్మ సోకులో బొంబాయి జాతరే..తెలుగు, తమిళ, హిందీ.. వలపు జుగల్ బందీ' అంటూ మాస్ బీట్‌తో ఈ పాట సాగింది. మిక్కీ జే మేయర్ స్వరపరచిన ఈ గీతాన్ని కాసర్ల శ్యామ్ రచించారు. అనురాగ్ కులకర్ణి, మంగ్లీ ఆలపించారు. నాయకానాయికలు రవితేజ, భాగ్యశ్రీ బోర్సే డ్యాన్స్ ఆకట్టుకుంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తనదైన శైలి కామెడీ టచ్‌తో దర్శకుడు హరీష్‌శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. జగపతిబాబు, సచిన్ ఖేడేకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: మిక్కీ జే మేయర్, రచనదర్శకత్వం: హరీశ్‌శంకర్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com